ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 04.08.2025 సమయం 1905 గంటలు

ముఖ్యాంశాలు

1. పార్లమెంట్ ఉభయ సభలు ఈరోజు వాయిదా పడ్డాయి. ప్రతిపక్ష సభ్యుల నిరసనల మధ్య లోక్ సభ వాయిదా పడింది.
2. క్రిటికల్ మినరల్స్ పై పరిశోధనల కోసం దేశవ్యాప్తంగా 7 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో రెండు తెలంగాణకు కేటాయించారని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించారు.
3. బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో జరిగే మూడు రోజుల ధర్నా కార్యక్రమానికి తెలంగాణ నుంచి పలువురు బిసి నేతలు ప్రత్యేక రైల్లో ఢిల్లీ బయల్దేరారు.
4. లండన్ లోని ఓవల్ లో భారత్ – ఇంగ్లండ్ క్రికెట్ జట్ల మధ్య జరిగిన ఆండర్ సన్ టెండూల్కర్ ఫైనల్స్ టెస్ట్ మ్యాచ్ లో భారత్ గెలుపొందింది. ఐదు మ్యాచ్ ల ఈ టెస్ట్ సీరిస్ 2-2తో డ్రా అయ్యింది.

PAR-ADJOURN

పార్లమెంట్ ఉభయ సభలు ఈరోజు వాయిదా పడ్డాయి. జార్ఖండ్ ముక్తి మోర్చా సీనియర్ నేత, ఎంపి శిబు సోరన్ ఈ ఉదయం ఢిల్లీలో మరణించినందుకు సంతాప సూచకంగా రాజ్యసభ రేపటికి వాయిదా పడింది. కాగా, బీహార్ లో ప్రత్యేక ఓటర్ల జాబితా మొదలైన అంశాలపై లోక్ సభలో ప్రతిపక్షాలు గందరగోళం, నిరసనలకు దిగాయి. దీంతో సభ వాయిదా పడి, మధ్యాహ్నం 2 గంటలకు తిరిగి సమావేశం కాగా, ప్రతిపక్ష సభ్యులు సభా వేదిక వద్దకు దూసుకు వెళ్ళారు. 2025 జాతీయ క్రీడల పాలనా బిల్లుపై చర్చ జరపాలని సభా సలహా సంఘం సమావేశంలో నిర్ణయించారని పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలుపుతూ... ప్రతిపక్ష సభ్యుల నిరసన పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.  అయినప్పటికీ సభలో గందరగోళం సద్దుమణగకపోవడంతో సభను రేపటికి వాయిదా వేశారు.

(సౌండ్ బైట్ కిరణ్ రిజిజు)

NSD

కిషన్ రెడ్డి

క్రిటికల్ మినరల్స్ పై పరిశోధలన కోసం దేశవ్యాప్తంగా 7 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లను కేంద్ర ప్రభుత్వం ప్రకటించగా.. అందులో రెండు తెలంగాణకు కేటాయించారని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించారు. భవిష్యత్ అవసరాలకు క్రిటికల్ మినరల్స్ సంపదను పెంచుకోవడం ద్వారా.. క్లీన్ ఎనర్జీ, మొబిలిటీ ట్రాన్సిషన్, ఎలక్ట్రానిక్స్, డిఫెన్స్, స్పేస్ తదితర రంగాల్లో కీలకమైన ప్రగతిని సాధించేందుకు వీలుకలుగుతుంది. 'నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్'కు 16 వేల 300 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించడంతో పాటుగా.. వివిధ PSUల నుంచి మరో 18 వేల కోట్ల రూపాయలు ను సేకరించి ఈ మిషన్ ను కేంద్ర ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లనుంది. నాలుగు IITల్లో.. IIT హైదరాబాద్ తో పాటుగా.. హైదరాబాద్ లోని నాన్-ఫెర్రస్ మెటీరియల్స్ టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్ (NFTDC) - ఉన్నాయి. ఈ

నాలుగు ఐఐటీలు, మూడు R&D సెంటర్ల ద్వారా.. నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ లక్ష్యాలను చేరుకునేందుకు అవసరమైన పరిశోధనలు, సాంకేతికత అభివృద్ధికి బాటలు పడనున్నాయి.

PMMVY-REGISTRATION EXTEND

ప్రధానమంత్రి మాతృ వందన యోజనలో పేర్లు నమోదు చేసుకునేందుకు గడువును – మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఈ నెల 15వ తేదీ వరకు పొడిగించింది. గర్భవతులు, పాలిచ్చే తల్లులు ఈ పథకం కింద ప్రయోజనాలు పొందేందుకు సమయబద్ధంలోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలన్న ఉద్దేశ్యంతో అంగన్వాడి, ఆశావర్కర్లు ఇంటింటికి తిరిగి ఈ పథకం పట్ల అవగాహన కల్పిస్తూ... విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఆడపిల్లల పట్ల సానుకూల దృక్పథాన్ని కలిగి వుండాలన్న ప్రచారంతో పాటు, గర్భవతులు, పాలిచ్చే తల్లుల ఆరోగ్య మెరుగుదలకు పౌష్టికాహారాన్ని, ఆర్థిక సహాయాన్ని ఈ పథకం కింద అందజేస్తారని మహిళా శిశు అభివృద్ధి మంత్రత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. 4 కోట్ల 5 లక్షల మందికి పైగా మహిళలు  ఈ పథకం కింద ప్రయోజనం పొందారని, మొదటి విడత కింద 19 వేల 28 కోట్ల రూపాయలకు పైగా నగదును వారి వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ అయ్యిందని కూడా మంత్రిత్వ శాఖ తెలిపింది.

ఎస్.ఎస్.డి.

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

BC RESERVATION

బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో జరిగే మూడు రోజుల ధర్నా కార్యక్రమానికి తెలంగాణ నుంచి వెనుకబడిన తరగతుల నేతలు ఒక ప్రత్యేక రైల్లో ఢిల్లీ బయల్దేరారు. తెలంగాణ శాసనసభ ఆమోదించిన బిసి రిజర్వేషన్ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం కోరుతూ జరిగే జంతర్ మంతర్ ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన మంత్రివర్గ సహచరులు పాల్గొంటారు. ఈ ఉదయం చెర్లపల్లి స్టేషన్ లో ఈ ప్రత్యేక రైలుకు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసిసి ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి జెండా వూపి సాగనంపారు. ఇలా ఉండగా, మీనాక్షి న్యూఢిల్లీ వరకు, మిగిలిన ముగ్గురు నేతలు ఆలేరు వరకు ప్రయాణించి, ఎల్లుండి ఈ ధర్నాలో పాల్గొంటారు. ఈ సందర్భంగా గౌడ్ మీడియాతో మాట్లాడుతూ... తమ రాజ్యాంగపరమైన సామాజిక హక్కుల సాధన కోసం బిసి నేతలు ఢిల్లీ వెళ్ళారని చెప్పారు. కాగా, ఈ సందర్భంగా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... బిసి రిజర్వేషన్ల కోసం జరిగే ధర్నా పక్షపాతంతో కూడుకున్నది కాదన్నారు.

PTC/KMN/YB

EVE SHIBU SOREN DEATH

జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబు సోరెన్ ఈ ఉదయం న్యూఢిల్లీలో మరణించారు. ఆయన వయసు 81 సంవత్సరాలు. శిబు సోరెన్ గత కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. నెలన్నర క్రితం గుండెపోటు రావడంతో ఢిల్లీలోని సర్ గంగారాం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈ ఉదయం మరణించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోది – దివంగత నేతకు ఆసుపత్రిలో నివాళులర్పించారు. రాష్ట్రపతి తమ సంతాప సందేశంలో... సామాజిక న్యాయ రంగంలో, జార్ఖండ్ రాష్ట్రం ఏర్పడటానికి, గిరిజనులకు ఒక గుర్తింపు తీసుకురావడానికి, వారి సంక్షేమానికి సోరెన్ ఎనలేని కృషి చేశారని, ఆయన సేవలు ఎన్నటికి మరువజాలమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోది తమ సంతాప సందేశంలో... పేద, బడుగు, బలహీన వర్గాలు, ముఖ్యంగా గిరిజనుల

అభివృద్ధికి సోరెన్ ఎనలేని కృషి చేశారని, ఆయన మరణం తీరని లోటని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు మోది తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

ఎన్.ఎస్.డి.

CONDOLENCES

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి – జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబు సోరెన్ మృతి పట్ల సంతాపం తెలిపారు. గురూజీగా పిలవబడే శిబు సోరెన్ జార్ఖండ్ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమం నడిపి, సఫలీకృతమయ్యారని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం, గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం దివంగత నేత సలిపిన అవిశ్రాంత పోరాటం ఎన్నటికి మరవలేమని రేవంత్ రెడ్డి అన్నారు.

PN

REV. EVE CRICKET

లండన్ లోని ఓవల్ లో భారత్ – ఇంగ్లండ్ క్రికెట్ జట్ల మధ్య జరిగిన ఆండర్ సన్ టెండూల్కర్ ఫైనల్స్ టెస్ట్ మ్యాచ్ లో భారత్ గెలుపొందింది. ఐదు మ్యాచ్ ల ఈ టెస్ట్ సీరిస్ 2-2తో డ్రా అయ్యింది. ఈ మ్యాచ్ లో భారత్ నిర్దేశించిన 374 పరుగల లక్ష్యాన్ని ఛేదించే దిశగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ జట్టు తమ రెండవ ఇన్నింగ్స్ లో  367 పరుగులకు ఆల్ అవుట్ అయ్యింది. ఈ మ్యాచ్ లో 9 వికెట్లు తీసిన మహ్మద్ సిరాజ్ ను ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా ప్రకటించారు.

ఎన్.ఎస్.డి.

IMD WEATHER

అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయా, బీహార్, హిమాచల్ ప్రదేశ్, మాహే, కేరళ, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ లలో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం సూచించింది. అలాగే హర్యానా, చండీఘడ్,

ఢిల్లీ, జమ్మూ కశ్మీర్, లద్దాఖ్, లక్షద్వీప్, మధ్యప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపురలలో కూడా భారీ వర్షాలు కురియవచ్చని సూచించింది.

NSD

WEATHER

హైదరాబాద్ ఆ చుట్టు పక్కల ప్రాంతాల్లో వచ్చే 48 గంటల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ సూచించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉరుములు, మెరుపులు, పిడుగులు, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురుస్తుందని కూడా తెలియజేసింది. నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఎల్లుండి కొన్ని చోట్ల భారీ వర్షాలు కురయవచ్చు. హైదరాబాద్ లో ఈ మధ్యాహ్నం పలు ప్రాంతాల్లో భారీ వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. షేక్ పేట్, లక్డీకాపూల్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కూడా భారీ వర్షం కురుస్తోంది.

హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా మాట్లాడారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, లోతట్టు ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

MSL

వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి రేపు ఉదయం 7 గంటల 05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**PAR-ADJOURN:** Both the Houses of the Parliament have been adjourned for the day. The Rajya Sabha was adjourned as mark of respect after paying tributes to Senior Jharkhand Mukti Morcha leader and sitting MP Shibu Soren who passed away in New Delhi this morning, while the proceedings of the Lok Sabha marred following opposition protest over Special Intensive Revision exercise conducted in Bihar. When the Lok Sabha assembled after the first adjournment at 2 PM, the opposition parties trooped into the well, raising slogans in support of their demand to discuss SIR exercise. Parliamentary Affairs Minister Kiren Rijiju expressed displeasure over the protest of opposition MPs saying that it was decided in the Business Advisory Committee meeting to have discussion on National Sports Governance Bill 2025 and the National Anti-Doping (Amendment) Bill 2015.

As the ruckus continued, the Chair adjourned the House for the day. In the Rajya Sabha when the House met at 11 AM, the members paid tribute to former Jharkhand Chief Minister and founder of the Jharkhand Mukti Morcha, and sitting MP Shibu Soren. Later the House observed silence for a while, as a mark of respect to the departed leader before being adjourned for the day

PMMVY-REGISTRATION EXTEND

The Ministry of Women and Child Development has extended the special registration drive for the Pradhan Mantri Matru Vandana Yojana (PMMVY) till the 15th of this month. The PMMVY, a door-to-door awareness-cum-enrolment campaign, led by Anganwadi and ASHA workers, aims to reach out to all eligible pregnant and lactating women and ensure their timely registration under the scheme. According to the Ministry of Women and Child Development, PMMVY provides financial assistance to support nutritious diets and improve health-seeking behaviour amongst Pregnant Women and Lactating Mothers, along with promoting positive attitudes toward the girl child. The Ministry, in a statement, further informed that since the scheme's inception, more than 4.05 crore beneficiaries have been paid the maternity benefit (at least one instalment) amounting to 19 thousand and 28 crore rupees through direct benefit transfer in their bank or post office accounts.

**BC RESERVATION:** Backward Classes (BC) leaders from Telangana left for New Delhi in a special train today to participate in a three-day campaign demanding the implementation of 42% reservations for BCs. They will join the dharna at Jantar Mantar day after where Chief Minister Revanth Reddy, his Cabinet colleagues will also participate seeking Presidential assent to the bills passed by the Telangana Legislature on BC reservations. Pradesh Congress Committee (TPCC) president B. Mahesh Kumar Goud, All India Congress Committee (AICC) in-charge Meenakshi Natarajan, Ministers Ponnam Prabhakar and Vakiti Srihari flagged off the train at Cherlapally railway station this morning. While Ms. Meenakshi will travel up to New Delhi, the other three leaders travelled up to Alair and will join the dharna the day after. Speaking to the media, Goud said that BC leaders have departed for Delhi to press for their constitutional and social rights. BC Welfare Minister Ponnam Prabhakar reiterated that the campaign for BC reservations was not a partisan issue. PTC/KMN / YB 14

EVE SHIBU SOREN DEATH

Former Chief Minister of Jharkhand, Shibu Soren passed away at the age of 81 in New Delhi this morning. The Rajya Sabha MP, Shibu Soren had been suffering from a kidney ailment and had suffered a stroke a month and a half ago. He had been on life support for the past month at Sir Ganga Ram Hospital in the national capital.

President Droupadi Murmu and Prime Minister Narendra Modi paid tribute to the departed soul at the hospital.

Meanwhile, the President, Prime Minister Narendra Modi, and other dignitaries also expressed grief over the demise of former Chief Minister of Jharkhand, Shibu Soren. In a social media post, President Murmu said that Mr Soren's demise is a big loss in the space of social justice. She highlighted that he championed the cause of tribal identity and formation of the state of Jharkhand. The President noted that his emphasis on the welfare of the people, especially the tribal communities, will always be remembered.

Prime Minister Narendra Modi termed Mr Soren as a grassroots leader who rose through the ranks of public life with unwavering dedication to the

people. In a social media post, the Prime Minister said, Mr. Soren was particularly passionate about empowering tribal communities, the poor and downtrodden. Mr Modi expressed his thoughts with Mr. Soren's family and admirers. The Prime Minister also informed that he spoke to Jharkhand CM Hemant Soren and expressed his condolences.
In Jharkhand, a three-day state mourning will be observed from today until August 6. All government offices will remain closed on August 4 and 5. The Monsoon session of the Jharkhand Assembly, which was in progress, has been adjourned sine die today following the death of Shibu Soren. He was the President of the Jharkhand Mukti Morcha party and the father of Jharkhand Chief Minister Hemant Soren.

**CONDOLENCES:** Chief Minister Revanth Reddy condoled the demise of Shibu Soren, the former Chief Minister of Jharkhand. Fondly called 'Guruji', the legendary leader inspired the movement for a separate Jharkhand State and achieved it. The Chief Minister remembered Soren's untiring struggle for separate statehood of Jharkhand and resolving the plight of the tribal community. PN 5

REV. EVE CRICKET

India today pulled off a thrilling six-run win against Hosts England in the final Cricket Test of the Anderson-Tendulkar Trophy at the Oval in London to level the five-match series 2-2. Chasing a target of 374 set by India, the Hosts were all out for 367 in their second innings on Day 5 as Visitors began the day on the offensive with Mohammed Siraj striking twice and Prasidh Krishna bagging another wicket to put the game on a knife's edge. Ultimately, it was Siraj who picked up the last wicket as India won the game. Siraj was the star of the match with a nine-wicket haul, including five in second innings. Earlier, the hosts had resumed their second innings at 339 for 6.

Team India had posted an impressive 396 in their second innings. In the first innings, England were bowled out for 247 in reply to India’s 224.

Mohammed Siraj was declared the player of the match. Shubman Gill and Harry Brook were both named the players of the series.